

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 30 డిసెంబర్ 2025 పేజీలు 8


## నల్లమల అటవీ ప్రాంతంలో

# గుప్త నిధుల తవ్వకాలు కలకలం

**- పరికరాలు, సామాగ్రి స్వాధీనం - పురాతన రాతి విగ్రహాలు ధ్వంసం**

**- ఫారెస్ట్ రేంజ్ ఆఫీసుకు దుండగుల తరలింపు**






**కొల్లాపూర్/కోడేరు, సూర్యన్యూస్ :** కొల్లాపూర్ నియోజకవర్గంలోని ఫారెస్ట్ రేంజ్ పరిధిలో గుప్తనిధుల తవ్వకాలు కలకలం రేపాయి. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో కొందరు దుండగులు అక్రమ తవ్వకాలు చేపట్టి నట్లు ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. ఇట్టి తవ్వకాలు మొల చింతలపల్లి బీట్ పరిధిలోని మెధర బండ సమీపంలోని దేవుని బొక్క వద్ద ఈ ఘటనకు పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. గత కొద్ది రోజులుగా అక్కడే మకాం వేసి గుప్తనిధులు తవ్వుతూ గుట్టుచప్పుడు కాకుండా గుప్త నిధుల తవ్వకాలు జరుపుతూ దొరికిపోయినట్లు వారు తెలిపారు. గత కొద్దిరోజులుగా ఇట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు గుర్తించిన స్థానికులు అట్టి స్థలానికి చేరుకొని దుండగులను గుర్తించి నిలదీశారు. ఇట్టి విషయంపై అధికారులకు సమాచారం అందించగా ఆదివారం అర్ధరాత్రి సమాచారం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకునీ గుప్తనిధుల తవ్వకాలలో పాల్గొన్న దుండగులను అదుపులోకి తీసుకున్నారు. గమనించిన స్థానిక అధికారులు దేవుని బొక్క గుహ ప్రాంతంలో యదేచ్ఛగా తవ్వకాలు జరిగాయని గుర్తించారు. ఈ తవ్వకాలలో పురాతన రాతి విగ్రహాలు పూర్తిగా ధ్వంసమైనట్లు గుర్తించారు. అదేవిధంగా గుప్తనిధుల తవ్వకాలలో తవ్వకాలకు ఉపయోగించిన పరికరాలు, సామాగ్రి, ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పరికరాలను సామాగ్రిని కొల్లాపూర్ ఫారెస్ట్ డిపోకు తరలించారు. పట్టుబడిన దుండగులను అచ్చంపేట ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసుకు తరలించినట్లు అధికారులు తెలిపారు. అయినప్పటికీ ఇన్ని రోజులుగా నల్లమల అటవీ ప్రాంతంలో తవ్వకాలు జరుగుతున్న విషయంపై అధికారులు నిఘా పెట్టకపోవడంపై స్థానికులు మరియు ప్రజలు అధికారులపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.

# చరిత్రకు నిలువుట్టద్దాలు మహనీయుల విగ్రహాలు

**- మూడు విగ్రహాల ఏర్పాటుకు భూమి పూజ చేసిన అప్పాయిపల్లి సర్పంచ్ విజయకృష్ణ**



**లింగాల, సూర్యన్యూస్:** చరిత్రకు నిలువుటద్దాలు గా నిలిచే మహనీయుల విగ్రహాలు భవిష్యత్ తరాలకు సాక్ష్యత్కారాలని అప్పాయిపల్లి సర్పంచ్ విజయకృష్ణ అన్నారు. సోమవారం అప్పాయి పల్లి గ్రామ ప్రధాన కూడలిలో ఛత్రపతి శివాజి యూత్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ విజయకృష్ణ విగ్రహ ఏర్పాటు కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయకృష్ణ మాట్లాడుతూ మహనీయుల బోధనలు ఆచారనీయమని అన్నారు. ప్రజలను జాగ్రతి పరుచుతూ సంఘ సంస్కరణకై తమ జీవితాంతం సామాజిక సేవ చేసిన వారు కొందరైతే, దేశం కోసం నమ్మిన సిద్ధాంతల కోసం ప్రాణత్యాగం జాతీయోధ్యమ నాయకులు, కొత్త ఆవిష్కరణలు చేసిన మహా నీయుల చరిత్ర భవిష్యత్ తరాలకు వారసత్వ సంపద అని వాటిని పరిరక్షించాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలోని అప్పాయి పల్లి గ్రామ రచ్చబండ వద్ద మహనీయుల విగ్రహ ఏర్పాటు కు దాతలు ముందుకు రావడం స్ఫూర్తి దాయకమన్నారు. హన్మ నాయక్ కుమారుడైన రామావత్ లక్ష్మణ్ హన్మనాయక్ ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని,మాజీ ఎంపిటిసి గార్లపాటి కాశీనాథం మహాత్మ గాంధీ విగ్రహాన్ని, శ్రీహరి కుమారుడు బిరుదు కిరణ్ కుమార్ అంబేద్కర్ విగ్రహాన్ని ఇప్పించడానికి ముందుకు రావడం శుభపరిణామమని అన్నారు. ఈమూడు విగ్రహాల కలిపి ఒక్కటే దిమ్మే ను త్వరిత గతిన ఏర్పాటు చేస్తానని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుసనామాని వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొగిలి నిరంజన్,మాజీ ఎంపిటిసి కాశీనాథం, శ్రీహరి, చంద్రయ్య, రామావత్ చందర్, మార్కం పర్వతాలు, మొగిలి మహేష్, బళ్లారి రాము, పుట్ట మల్లయ్య, పుట్ట హుస్సేన్, ఇంద్రమ్మ, భోజయ్య,పద్మ, నరేష్, సలేశ్వరం, సునీత, శ్రీను ఛత్రపతి శివాజీ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ అందరి బాధ్యత

## : అడిషనల్ కలెక్టర్ శ్రీను




**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** మహిళల రక్షణ ప్రతి ఒక్కరి కర్తవ్యమని నారాయణపేట రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీను అన్నారు. సోమవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పోష్ చట్టం గురించి జిల్లా అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం, పరిష్కార చట్టం, 2013 గురించి వివరించారు. మహిళలరక్షణ, మహిళాభివృద్ధి, మహిళా సాధికారత కోసం అందరం కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్ర మంలో డీపీఆర్ఓ రషీద్, మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోర్డినేటర్ నర్సింహులు, జెండర్ స్పెషలిస్టులు అనిత, నరసింహ, లీగల్ కౌన్సిలర్ రామాదేవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అల్లంపూర్ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే విజయుడు



**సూర్య ఉండవెల్లిన్యూస్:** అల్లంపూర్ నియోజకవర్గం అన్నిరంగాలు వెనుకబడిం దని స్థానిక ఎమ్మెల్యే విజయుడు అసెంబ్లీలో ప్రస్తావించారు. సోమవారం అసెంబ్లీ సమావేశంలో స్పీకర్ సంక్షేమంలో నియో జవర్గ సమస్యలపై గల్లం ఎత్తారు. రోడ్లు సాగునీటి సమస్యలు పరిష్కరించాలని తుమ్మిల లిఫ్ట్ ఇరిగేషన్ మల్లమ్మ కుంట జూలకల్లు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తిచేయాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్రం సరిహద్దుల్లో ఉన్నందున అల్లంపూర్ నియోజకవర్గం వైద్యంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి వారు ఆవేదన వ్యక్తపరచాలి. వైద్య రంగా నిర్లక్ష్యం చేయడం వల్ల చౌరస్తాలోని వంద పడకల ఆస్పత్రి పూర్తిస్థాయిలో సిబ్బంది ఏర్పాటుచేసి అన్ని వసతులు సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు. ప్రధాన మార్గాలు అధ్వానంగా మారాయని గ్రామీణ ప్రాంతాలకు వెళ్లేందుకు కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే నిధులు మంజూరు చేసి అల్లంపూర్ నియోజవర్గ సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారి కోరారు.

# కేసీఆర్ పచ్చబొట్టుతో అభిమానాన్ని చాటుకున్న రమేష్



**అడ్డాకుల, సూర్య న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని కందూర్ కు చెందిన కేసీఆర్ వీరాభిమాని రమేష్ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై ఉన్న ప్రేమతో తన చేతి మీద పచ్చబొట్టు వేయించుకొని తన అభిమానాన్ని చాటుకున్నారు. సోమవారం దేవరకద్ర మాజీ శాసన సభ్యుడు ఆల వెంకటేశ్వర్ రెడ్డిని అన్నాసాగర్ లో కలిసి పచ్చబొట్టును చూపించారు. కేసీఆర్ పై ఉన్న ప్రత్యేక అభిమానాన్ని పచ్చబొడ్డుతో చాటుకున్న రమేష్ ను ఈ సందర్భంగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆల మాట్లాడుతూ రమేష్ లాంటి లక్షలాది మంది అభిమానులు గుండెల్లో కేసీఆర్ ఉన్నారని అన్నారు.

సూర్య
మంగళవారం
30 డిసెంబర్ 2025

# నేడు ముక్కోటి వైకుంఠ ఏకాదశి




- ఏడు ద్వారాల గుండా స్వామి దర్శనం
- భూలోక వైకుంఠంగా చీర్యాల క్షేత్రం





కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): సంవత్సరంలో ఒక్కరోజే భక్తులకు లభించే అపూర్వమైన మోక్ష ద్వార దర్శన పర్వదినం ముక్కోటి వైకుంఠ ఏకాదశి నేడు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకొని చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయం భక్తిశ్రద్ధలతో కళకళలాడుతోంది. నేడు మాత్రమే స్వామివారిని సప్త ద్వారాల (వైకుంఠ ద్వారాలు) ద్వారా దర్శించుకునే అరుదైన అవకాశం లభించడంతో తెల్లవారుజామునుంచే వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు.

**ముక్కోటి ఏకాదశి ప్రాశస్త్యం:**

ఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు పాలకడలిలో యోగనిద్రకు ఉపక్రమించిన శ్రీమన్నారాయణుడు కార్తీక శుద్ధ ఏకాదశి నాడు మేల్కొంటారని శాస్త్రోక్త విశ్వాసం. ఈ మేల్కొన్న స్వామిని దర్శించుకునేందుకు పుష్యమాస శుక్లపక్ష ఏకాదశి నాడు ముక్కోటి దేవతలు వైకుంఠానికి చేరుకుంటారని పురాణాలు చెబుతాయి. అందుకే ఈ పర్వదినాన్ని ముక్కోటి ఏకాదశిగా పిలుస్తారు. నేడు చేసే దర్శనం పాపక్షయంతో పాటు మోక్ష మార్గాన్ని ప్రసాదిస్తుందని భక్తుల నమ్మకం.

**సప్త ద్వార దర్శనం – ఆధ్యాత్మిక ప్రయాణం:**

ఈ ఒక్కరోజే భక్తులు ఏడు ద్వారాలు దాటి స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉంటుంది. ఈ సప్త ద్వారాలు శ్రద్ధ, భక్తి, నియమం, సేవ, త్యాగం, ధ్యానం, జ్ఞానం వంటి ఆధ్యాత్మిక మార్గాలకు ప్రతీకగా పండితులు వివరిస్తున్నారు. ఒక్కొక్క ద్వారం దాటుతూ భక్తుడు ఆత్మశుద్ధిని పొందుతాడని విశ్వసిస్తారు.

**తెల్లవారుజామునే దివ్య పూజలు:**

నేడు ఉదయం 1 గంటలకు స్వామివారికి పంచామృత నవకలశాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు ఉత్సవమూర్తి వైకుంఠ ద్వారాల ద్వారా ఆలయంలోకి ప్రవేశించగా, గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.ఆలయ ఫౌండర్ – చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో దీపారాధన, తులసి లక్ష పుష్పార్చన, సప్త హారతులు వైభవంగా జరిగాయి. ఉదయం 7 గంటలకు సుదర్శన నృసింహ హోమం నిర్వహించగా, హోమాగ్ని సాక్షిగా భక్తులు సంకల్పాలు చేసుకున్నారు.

**నిరంతర దర్శనం – ప్రసాద వితరణ:**



ఉదయం 6:30 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు సప్త ద్వార దర్శనాన్ని ఏర్పాటు చేశారు. దర్శనానంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

**చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ... సందేశం:**

ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ,"ముక్కోటి వైకుంఠ ఏకాదశి భక్తుల జీవితంలో అత్యంత పవిత్రమైన రోజు. సంవత్సరంలో ఒక్కరోజే వైకుంఠ ద్వారాలు తెరుచుకునే ఈ దివ్య ఘడియలో భక్తులకు సప్త ద్వార దర్శనం కల్పించడం మా అదృష్టం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాస్త్రోక్తంగా పూజలు, ఏర్పాట్లు చేశాం. ఈ దర్శనం ద్వారా ప్రతి భక్తుడి జీవితంలో శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని స్వామివారిని ప్రార్థిస్తున్నాను" అని తెలిపారు.

**భక్తుల రద్దీ – పటిష్ట భద్రతా చర్యలు:**

ముక్కోటి వైకుంఠ ఏకాదశి, నూతన సంవత్సరం సమీపిస్తున్న నేపథ్యంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని అంచనా వేసి ముందస్తు ఏర్పాట్లు చేపట్టారు. కుషాయిగూడ ఏసీపీ వెంకట్ రెడ్డి, కీసర సీఐ ఆంజనేయులు, జవహర్ నగర్ ట్రాఫిక్ సీఐ శివశంకర్, ఎస్సై శ్రీనివాస రెడ్డి క్యూలైన్లు, పార్కింగ్ స్థలాలను పరిశీలించి పటిష్ట చర్యలు తీసుకున్నారు.

**భక్తుల అనుభూతి:**

సప్త ద్వారాలు దాటి స్వామివారిని దర్శించుకున్న భక్తులు "నేడు చీర్యాల క్షేత్రమే భూలోక వైకుంఠంగా మారింది" అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సమేతంగా దర్శనం చేసుకోవడం తమ జీవితంలో మరిచిపోలేని అనుభూతిగా మారిందని పలువురు పేర్కొంటున్నారు.

# ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి

★ ప్రజల సమస్యలను ఓపికగా విని వెంటనే పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



ధారూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ధారూర్ సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ధారూర్ సర్కిల్ పరిధిలోని ధారూర్,బంట్వారం మరియు కోట్ పల్లి పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె పోలీస్ స్టేషన్లలోని రికార్డులను,క్రైమ్ రిజిస్టర్లను, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలను పర్యవేక్షించి,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు.ఆమె పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ కీలక ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా స్టేషన్‌లో ఎలాంటి ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకూడదని, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూరేలా చూడాలని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,వారి సమస్యలను ఓపికగా విని తక్షణమే స్పందించాలని ఆదేశించారు.ప్రజలతో మమేకమై పనిచేస్తూ, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు.అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచాలని ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేలా ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ధరూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రఘు రాములు, బట్వారం ఎస్ఐ పి.విమల,కోట్ పల్లి ఎస్ఐ శైలజ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తన పుట్టిన గ్రామ పాఠశాల విద్యార్థులకు పలు వస్తువులు అందజేయడం సంతోషకరంగా ఉంది : చౌటుప్పల్ ఏసిపి పట్లోళ్ల మధుసూదన్ రెడ్డి




మోమిన్ పెట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): చౌటుప్పల్ ఏసిపి ( బురుగుపల్లి నివాసి )పట్లోళ్ల మధుసూదన్ రెడ్డి బూరుగుపల్లి విద్యార్థులకు ఉచితంగా షు. స్పోర్ట్స్ డ్రెస్. పలకలను 40 మంది విద్యార్థులకు అందజేశారు. సోమవారం నాడు మోమిన్ పేట్ మండల పరిధిలోని బూరుగుపల్లి నూతన సర్పంచ్ వరప్రసాద్ రెడ్డి తో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎన్నికల భాగంగా వరప్రసాద్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇచ్చిన హామి ప్రకారం పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫారం. మరియు శూస్ లు, శక్స్ మరియు స్లేట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మన ఊరు మన సారు మధుసూధన్ రెడ్డి రావడం జరిగింది.ఏసీపీ మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు బూట్లు స్పోర్ట్స్ డ్రెస్ లు స్లెట్ లు ఇవ్వడం జరిగింది. గ్రామస్తులందరూ కలిసిమెలిసి ఉండాలని ఎప్పుడూ సంతోషంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ప్రజలలో కొంతసేపు కలిసి మెలిసి మాట్లాడారు.మధుసూధన్ రెడ్డి సార్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మన ఊరు తరపున నా తరపున విద్యార్థి విద్యార్థినుల తరపున ధన్యవాదాలుతెలిపారు. ఈ కార్యక్రమంలోఉప ర్పంచ్ ప్రభు దాస్. ప్రధానోపాధ్యాయులు వీరేశం. ఉపాధ్యాయురాలు ప్రమీల పంచాయితీ కార్యదర్శి సప్న గ్రామస్థులు విద్యార్థులు గ్రామస్తులందరూ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

- జీవన నైపుణ్యాలు, లింగ సమానత్వంపై బాయ్స్ 4 చేంజ్ సంస్థ అవగాహన శిబిరాలు
- గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అవగాహన శిబిరం
- ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.సుందర్ రాజ్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29):సామాజికంగా వెనుకబడిన పిల్లలను చదువులోకి తీసుకురావడానికి, సమానత్వంపై అవగాహన కోసం ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తూ, జీవన నైపుణ్యాలు,లింగ సమానతపై వాయిస్ 4 బాయ్స్ సంస్థ అవగాహన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుందర్ రాజ్ అన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో బాయ్స్?4 సంస్థ భాగంగా 4 చేంజ్ పేరుతో ఈ నెల 21 నుండి నేటి వరకు నిర్వహించే కార్యాచరణాత్మక శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాయిస్ 4 బాయ్స్ సంస్థ విశ్వసించేది సమాజంలో మార్పు అనేది కేవలం సామాజికంగా వెనకబాటు నుండి తీసుకువచ్చేందుకు సాధ్యమని, బాల్యంలో సరైన మార్గదర్శనం లేకపోతే, వారు ఎదిగిన తర్వాత అనేక సమస్యలను ఎదుర్కొనాల్సి వస్తుందని ఈ సంస్థ భావిస్తోందని అందుకే, ప్రతీ సంవత్సరం వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం బాయ్స్ 4 చేంజ్ ఫౌండర్ అనూష భరద్వాజ్ మాట్లాడుతూ...ఇంటి వద్ద ఉన్న ఆటంకాలను అధిగమించి, బాలురు ఇప్పుడు నిజమైన సమానత్వ దృక్పథం ఉన్న వ్యక్తులుగా చాలా ఎదిగారు. కార్యక్రమాలను విజయవంతంగా పూర్తిచేసిన తర్వాత, వారు తమ సోదరీమణులు విద్యను కొనసాగించేందుకు, చిన్న వయస్సులో వివాహాలను ఆలస్యం చేయడానికీ, గృహ హింసకు వ్యతిరేకంగా నిలబడడానికీ చర్యలు తీసుకుంటున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందము రాజేందర్ ,గోపాల్, రమేష్, సతీష్, రాజు, నర్సింలు, శ్రీకాంత్, కృష్ణయ్య పాల్గొన్నారు.

## అల్ మెలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో వరుసగా ఐదవ వేతన ఒప్పందం

జీడిమెట్ల మేజర్ న్యూస్ : మూడు సంవత్సరాల కాలవ్యవధి గల వేతన ఒప్పందంలో ప్రతి కార్మికునికి, ప్రతినెల రూపాయలు రూ.12,000 పెరిగే విధంగా రంగారెడ్డి జిల్లా మాజి డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత, కంపెనీ కార్మిక యూనియన్ అధ్యక్షులు కె.యం. ప్రతాప్ కృషి చేశారు. అల్ మెలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, రంగారెడ్డి నగర్, ఐ.డి.ఏ కూకట్ పల్లి, ఒప్పందం సోమవారం టి.అంజయ్య కార్మిక భవన్ లో రంగారెడ్డి జిల్లా డిప్యూటీ లేబర్ కమిషనర్ జే. శ్యాంసుందర్ సమక్షంలో, కలిసి కార్మిక యూనియన్ నూతన వేతన ఒప్పందాన్ని చేశారు.

సూర్య
3
మంగళవారం
30 డిసెంబర్ 2025

## వివాహిత అదృశ్యం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29):మానసిక స్థితి సరిగ్గా లేని వివాహిత అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. జిహెచ్ఎంసి పరిధిలోని జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ కోటి విద్యాలయ స్కూల్ సమీపంలో నివాసముంటున్న వడ్ల ఈశ్వరయ్యకు వడ్ల గీత(30) అనే కుమార్తె ఉంది. ఆమెకు ముచింతల్ కు చెందిన శ్రీనివాస్ తో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వివాహం తర్వాత అతని కుమార్తె ఒక మొగ బిడ్డకు జన్మనిచ్చింది. అతని అల్లుడు శ్రీనివాస్ వారితో పాటే వారి ఇంట్లోనే నివాసం ఉంటున్నాడు. అయితే గత ఆరున్నర సంవత్సరాలుగా అతని కుమార్తె మానసికంగా స్థిరంగా లేక ఇంట్లోనే ఉంటుంది. దీంతో అతని అల్లుడు శ్రీనివాస్ తన ఇంటికి తిరిగి వెళ్ళిపోయాడు. అప్పుడప్పుడు అతను తన కుమార్తెను,మనవడిని చూడడానికి వారి ఇంటికి వచ్చి వెళ్లేవాడు. వారు తమ కుమార్తెకు మహబూబ్ నగర్ లోని ఎస్వీఎస్ ఆసుపత్రిలో చికిత్స అందిసు న్నారు. ఈనెల 29న ఈశ్వరయ్య ఉదయం సుమారు 6గంటలకు లేచి చూడగా తన కుమార్తె గీత ఇంట్లో ఎక్కడ కనిపించలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆమె గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. కావున తగు చర్యలు తీసుకోవాలని గీత తండ్రి ఈశ్వరయ్య పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# అరెస్టులతో మాజీ సర్పంచుల గొంతు మూయలేరు..

- పెండింగు బిల్లులు అడిగితే అక్రమ అరెస్టులా - మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్ట్ లపై రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మండిపాటు



కడ్తాల్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 29): తెలంగాణ వ్యాప్తంగా గ్రామపంచాయతీ లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి అప్పుల పాలైన మాజీ సర్పంచుల బాధలు వర్ణనాతీతమని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మారెడ్డి అన్నారు. గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన గత సర్పంచులు యేండ్ల కాలంగా తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులకొరకు పోరుబాటపట్టాల్సిన దుస్థితి దాపురించిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు లక్ష్మీనర్సింహ్మ రెడ్డి మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ తమ బకాయి బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే మాజీ సర్పంచ్ లను దోషుల మాధిరిగా పోలీసులతో ముందస్తుగా అక్రమ అరెస్టులు, గృహని ర్బంధాలు చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. పెండింగ్ బిల్లులు ఇవ్వాలని రెండు సంవత్సరాలుగా అడిగినా ప్రభుత్వానికి మాజీ సర్పంచ్ ల బాదలు పట్టకపోవడం సిగ్గుచేటని, రాష్ట్రవ్యాప్తంగా ఆయాగ్రామలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన సుమారు 1000 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచుల కుంటుంబాలు అప్పుల బాదలతో రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా అని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్ ల అసెంబ్లీ ముట్టడి మేరకు ముందస్తుగా అక్రమ అరెస్టు చేయడం దారుణమని అన్నారు.వందల కోట్ల రూపాయల బకాయిలు ఉంటే 153 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకోవడం ఏమిటని ప్రశ్నించారు. సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అందాల పోటీలకు, గ్లోబల్ సమ్మిట్లకు పైసలున్నాయి కానీ గ్రామాలను అభివృద్ధి చేసిన గత సర్పంచుల పెండింగు బిల్లుల విడుదలకు నిధుల లేవా అని ఎల్. ఎన్ రెడ్డి ప్రశ్నించారు. అక్రమ అరెస్టులతో మాజీ సర్పంచ్ ల ఉద్యమాలను ఆపలేరని, పెండింగ్ బిల్లులు విడుదల చేసేంతవరకు మా పోరాటం ఆగదని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్‌లు




కందుకూరు, మేజర్న్యూస్( డిసెంబర్ 29): గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో సరితను మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం కందుకూరు సర్పంచ్ సరికొండ పాండు, సార్లరావులపల్లి సర్పంచ్ విస్లావత్ శ్రీనునాయక్‌లు, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ మమత వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు నిమ్మ రాజశేఖర్‌రెడ్డి, కందడి నర్సింహ,ఎడ్ల శ్రీలక్ష్మి కృష్ణ, మేటే రమేష్,కవిత జంగాచారీ, బీసీ మండల అధ్యక్షులు సరికొండ జగన్, గ్రామశాఖ అధ్యక్షులు గాదె కుమార్, బూత్ అధ్యక్షులు ఎడ్ల కృష్ణ,కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు సరికొండ చిన్న జగన్, శ్రీనివాస్ గౌడ్, గాండ్ల నవీన్, పాముల శ్రీశైలం, ఎండి ఫైవ్ పాల్గొన్నారు.

## ల్యాండ్ పుల్లింగ్‌లో భూములు కోల్పోయిన నిజమైన రైతులకే ప్లాట్లు కేటాయించాలి : సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

### రెవెన్యూ అధికారులు తమకు న్యాయం చేయకపోతే ఆందోళనలు చేపడతాం : మోకిలా, పొన్నగుట్ట తండా రైతులు







శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 29) ల్యాండు పుల్లింగ్ లో భూములు కోల్పోయిన నిజమైన రైతులకే ప్లాట్లు కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. తాము భూములు కోల్పోతే, వేరే రైతులకు ఫ్లాట్లో కేటాయిస్తున్నారని మోకిలా తాండ, పొన్నగుట్ట తాండ రైతులు శంకరపల్లి రెవెన్యూ కార్యాలయం ముందు సిపిఐ నాయకులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోకిలా సర్వేనెంబర్ 96 లో తమకు వారసత్వంగా వస్తున్న 5.02 ఎకరాల భూమికి ల్యాండ్ పుల్లింగ్ లో భాగంగా మొదటి ఫేజ్ లో 750 గజాల స్థలాన్ని తమకు ఇప్పటివరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బదులు వేరే రైతుకు స్థలాన్ని కేటాయిస్తున్నరని తెలిపారు. బాధితులు దేగావత్ శంకర్, అబ్రియా, కిషన్, రాంసింగ్ మాట్లాడుతూ తమ పేర్లకు బదులు బేబీ నార్య అనే మహిళకు స్థలాన్ని కేటాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు నాయకులు కావాలని తమకు అన్యాయం చేయడం కోసం, అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. రెవెన్యూ కార్యాలయం చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా తమకు న్యాయం జరగలేదని, ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు. శంకర్పల్లి తాసిల్దార్ సురేందర్ మాట్లాడుతూ ప్రాథమిక విచారణ ప్రకారం తాము రైతులకు స్థలాన్ని కేటాయించామని, పూర్తిగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అన్నారు. తాము వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోమని, రికార్డుల ప్రకారమే స్థలాన్ని కేటాయిస్తామని అన్నారు.

# వార్డు అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా

★ 10 వ వార్డు సభ్యులు ఎర్ర శ్రీనివాస్

★ ఓటు వేసి గెలిపించిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29) : మండలం లోని నోముల గ్రామ 10వ వార్డు అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని ఆ వార్డు సభ్యులు ఎర్ర శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన నోములలో గ్రామంలో సూర్య మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ.. నాకు ఓటు వేసి గెలిపించిన 10వ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. గతంలో వార్డు సభ్యునిగా పనిచేసిన అనుభవం కూడా తనకు ఉందన్నారు. 4వ వార్డు సభ్యునిగా పనిచేసిన కాలంలో గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టానని, ఆ సేవా కార్యక్రమాలే నేడు మళ్లీ వరుసగా రెండవ సారి వార్డు సభ్యునిగా గెలిపించాయని అన్నారు. వార్డు అభివృద్ధి కొరకు సొంత నిధులను సైతం ఖర్చు చేయడానికి వెనుకాడనని అన్నారు. వార్డును అభివృద్ధి చేసుకునే క్రమంలో ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# గుర్తుతెలియని వ్యక్తిది హత్యా.. సాధారణ మరణమా..?

▶▶ చంద్రాయన్‌పల్లిలో కలకలం రేపుతున్న గుర్తుతెలియని వ్యక్తి మృతి వార్త ▶▶ ఈనెల 13న రాత్రి చంద్రాయన్‌పల్లికి వంటలపని నిమిత్తం వచ్చిన వ్యక్తి తెల్లారేసరికి మృతిచెంది ఉన్నట్లు సమాచారం ▶▶ వంటమనిషి మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న స్థానికులు

▶▶ విచారణ చేస్తున్నాం.. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది : మాడ్గుల సి.ఐ వేణుగోపాల్



మాడ్గుల, మేజర్న్యూస్ (డిసెంబర్ 29): మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లి గ్రామానికి వంటల పని నిమిత్తం ఈనెల 13న రాత్రి వచ్చిన అలియాబాద్ శామీర్‌పేట్ మండలానికి చెందిన శ్యామ్ అనే వ్యక్తి ఆ మరునాడు తెల్లారేసరికి మృతిచెందిన ట్లు ప్రచారం జరుగుతుండడం మండల వ్యాప్తంగా కలకలం రేపుతున్నది. అతని మృతదేహం మేడ్చల్ జిల్లా కీసర ఔటర్ రింగ్‌రోడ్డు వద్ద అక్కడి పోలీసులు స్వాధీనం చేసుకుకోవడంతో వెలుగులోకి వచ్చిన ఈ ఘటనపై స్థానికులు పలు రకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.అసలు వంటలు చేసేవారు మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలతో పాటు సమీప మండలాల్లో అనేకమంది అందుబాటులో ఉండగా మేడ్చల్ జిల్లా నుండి వంటల మనిషిని రప్పించడం పట్ల స్థానికుల్లో అనుమానాలకు తావిస్తోంది. కాగా వంటలు చేసేందుకు తీసుకొచ్చిన వ్యక్తి తెల్లవారుజామున నిద్రనుండి లేవకపోవడంతో వెంటనే మాడ్గుల పోలీసులకు సమాచారం ఇవ్వకుండ గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు జరుగుతున్న ప్రచారంపై స్థానికులు రక రకాలుగా చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా వంటలు చేసేందుకు వచ్చిన వ్యక్తి అదేరోజు రాత్రి నిద్రిస్తుండగా ఏదైనా చీడపురుగు బారినపడ్డాడా లేక ఎవరైనా అతనిపై దాడిచేస్తే మృతిచెందాడా లేక చలితీవ్రతకు తట్టుకోలేక చనిపోయివుంటాడా అన్నది పోలీసుల విచారణలో తెలియాల్సి వుంది. ఈ ఘటనపై మాడ్గుల పోలీసులు చంద్రాయన్‌పల్లి గ్రామంలో విచారణ చేపట్టినప్పటికి వివరాలు వెల్లడించలేదు. ఇదిలా వుండగా సోమవారం మాడ్గుల సి.ఐ వేణుగోపాల్‌ను మేజర్న్యూస్ ఫోన్‌ద్వారా వివరణ కోరగా చంద్రాయన్‌పల్లి గ్రామంలో వంటల పని నిమిత్తం వచ్చిన వ్యక్తి మృతిపై విచారణ చేస్తున్నాం. అతని మృతదేహం కీసర ఓఆర్ఆర్ వద్ద లభించడంతో అక్కడి పోలీసులతో కూడ మాట్లాడడం జరిగిందని విచారణలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పేర్కొన్నారు.

# మూగ జీవాలకు (గొర్రెలు, మేకలకు) నట్టల నవారణ మందులు తాగించాలి

కందుకూరు, మేజర్న్యూస్(డిసెంబర్ 29): మూగజీవాలకు (గొర్రెలు, మేకలు) తప్పని సరిగా నట్టల నివారణ మందులు తాగించాలని సర్పంచ్ ఆలూరి నరేష్ తెలిపారు. సోమవారం కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట్, నేదునూరు, సరస్వతిగూడ, కటికపల్లిలో ప్రభుత్వం పశుసంవర్ధశాఖ ద్వారా నట్టల నివారణ మందులు అందించారు.ఈసందర్భంగా వైద్యులు డాక్టర్ షాహిన్‌షేక్, డాక్టర్ దీప్తి, సంధ్యారాణిలు మాట్లాడుతూ...నట్టలు జీవాలను బలహీన పరుస్తాయని, సరైన పెరుగుల ఉండదని అన్నారు.నట్టల నివారణతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని,జావాలు ఆరోగ్యంగా ఉండి మంచి దిగుబడి నిస్తాయని సూచించారు.గొర్రెల, మేకల కాపరులు సద్వినియోని చేసుకోవాలని సూచించారు.పలు గ్రామాలలో 3548 గొర్రెలు, 2017 మేకలకు నట్ట వివారణ మందులు తాగించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు స్వాతిరామకృష్ణారెడ్డి, భాగ్యలక్ష్మి శ్రీకాంత్, గిరిజ విష్ణువర్ధన్‌రెడ్డి ఉససర్పంచ్‌లు పంతం మల్లేష్ యాదవ్,నల్లి శ్రీధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాకుండలో సీసీ రోడ్ల నిర్మాణంకు శంకుస్థాపన సర్పంచ్ బి స్వామి



**తెలకపల్లి సూర్యన్యూస్:** తెలకపల్లి మండల పరిధిలోనిలో రాకొండలో సోమవారం సీసీ రోడ్ల నిర్మాణం పనులకు సర్పంచ్ బిజ్జ స్వామి శంకుస్థాపన చేశారు, ఎస్సీ సబ్ ప్లాన్, ఎన్ ఆర్ ఈజీ ఎస్ పథకం ద్వారా రూ. 70 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు, పనులు నాణ్యమైన విధంగా చేయాలని సర్పంచ్ నిర్వాహలకు సూచించారు, కాంగ్రెస్ నాయకులు నరేందర్ గౌడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుమ్మరోనిపల్లిలో విజయవంతమైన వైద్య శిబిరం



**పదర. సూర్య న్యూస్.** పదర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పావని ఆధ్వర్యంలో కుమారుని పల్లి గ్రామంలో సోమవారం నాడు నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైనట్లు డాక్టర్ పావని తెలిపారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో ఈ వైద శిబిరాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ వైద్య శిబిరానికి 160 మంది వచ్చారని వారికి వైరల్ మార్క్. బిపి. షుగర్. టీ బి. టైఫాయిడ్. మలేరియ. తదితర అన్ని రకాల పరీక్షలు చేసి అవసరమైన మందులను ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ సిఎస్ఓ రవీందర్ రెడ్డి. సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ శివకుమార్. హెల్త్ అసిస్టెంట్లు మాధవాచారి. మల్లయ్య. మురళీధర్ రావు. ఆశ వర్కర్లు. ఎమ్ ఎల్ హెచ్పీ పి లు. ఏఎన్ఎంలు. లబ్ధిదారులు. తదితరు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## టెట్ రాసే ఇన్ సర్వీస్ టీచర్లకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలి



**అచ్చంపేట సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో జనవరి 3 నుండి 20వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ ద్వారా టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్(టెట్) ను నిర్వహిస్తున్నారు. 5 సంవత్సరాల కన్నా ఎక్కువ సర్వీస్ ఉన్న టీచర్ల అందరికీ టెట్ తప్పకుండా ఉండాలని సుప్రీంకోర్టు సెప్టెంబర్ 1వ తేదీన ఇచ్చిన తీర్పు కారణంగా ఈసారి సర్వీస్ టీచర్లు 70 వేలకు పైగా ఈ పరీక్షను రాయబోతున్నారు. ఉద్యోగం చేస్తున్న జిల్లాలో కాకుండా 300 కిలోమీటర్ల దూరం పైన ఉన్న పట్టణాలలో కూడా పరీక్ష సెంటర్లను కేటాయించడం జరిగింది. ఉపాధ్యాయులకు మరియు ఇతర ఉద్యోగులకు శాఖపరమైన పరీక్ష రాస్తున్నప్పుడు ప్రభుత్వం ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించినట్లు మాదిరిగానే. టెట్ కు కూడా ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ సౌకర్యాన్ని కల్పించి, అన్ని కేటగిరీల వారికి క్వాలిఫైయింగ్ మార్కులను 40% గా పరిగణనలోనికి తీసుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు.

## నూతన సర్పంచ్‌గా ఎన్నికైన పసుపుల దివ్య రంజిత్ కుమార్



**చిన్నంబావి, సూర్య మేజర్‌న్యూస్:** చిన్నంబావి మండల నూతన సర్పంచ్ గా ఎన్నికైన పసుపుల దివ్య రంజిత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసిశ్యాలువతో సన్మానించిన జరిగింది, స్వాములు దేవని స్వామి, మద్దిలేటి,స్వాములు, బాలయ్య, గుట్ట రాముడు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన ప్రపంచంలో అజ్ఞాన వేడుకలా.. యువతరం మేల్కోవాలి..?

- ప్రత్యేకత లేని జనవరి 1న సంబరాలు అవసరమా
- క్యాలెండర్‌లో తేది మారుతుందే తప్ప ప్రకృతిలో ఎలాంటి మార్పులు ఉండవు.
- జనవరి 1 వద్దు,తెలుగుసంవత్సరాది ఉగాది ముద్దు
- బీజేపీ జిల్లా నాయకులు సోమ శేఖర్ గౌడ్,మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు





**కృష్ణ సూర్య న్యూస్ :** విజ్ఞాన ప్రపంచంలో అజ్ఞాన వేడుకలు జరుపుకోవటంలో అంధకారంలో ఉన్న నేటి యువతి, యువకులు మేల్కోవాలన్ని బీజేపీ జిల్లా నాయకులు సోమ శేఖర్ గౌడ్,మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు. సోమవారం "సూర్య" నేటి దినపత్రిక తో వారు మాట్లాడుతూ ఎలాంటి ప్రత్యేకత లేని జనవరి 1 నా సంబరాలు జరుపుకోవడం అవసరమా అని ప్రశ్నించారు. ఆంగ్ల నూతన సంవత్సరం కేవలం క్యాలెండర్ లో అర్ధరాత్రి జనవరి 1 అని తేది మాత్రమే మారుతుందే తప్ప ప్రకృతి, వాతావరణంలో, గ్రాహల స్థితిలో, భూమి గమనంలో కానీ ఎలాంటి మార్పులు ఉండవని పేర్కొన్నారు. అదే మన ప్రకృతిలో మార్పులు తీసుకు వచ్చే తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినం అన్ని తెలిపారు. నేడు ప్రకృతిలో క్రొత్త ఆకులు చిగురించి పలు పక్షుల రాగాలతో శోభాయమానమైన వాతావరణం వెల్లివిరిస్తొందన్నారు. తిథి, వారం, నక్షత్రం, కరణం, యోగం, అనే పంచాంగాలతో సంవత్సరం పొడవునా ఏ రోజు ఏమి చేయాలో,రైతులు విత్తు ఎప్పుడూ నాటాలో, పలు శుభకార్యాలు ఎప్పుడూ చేయాలో, పగలు రాత్రి, సూర్యచంద్రుల గమనాలు, గ్రహణాలు ఎప్పుడోస్తాయో క్రమపద్ధతిలో తెలియపరిచేదే తెలుగు నూతన సంవత్సరం అని తెలిపారు. ముఖ్యంగా రోమాన్లు క్రీస్తుపూర్వం 8వ శతాబ్దిలో పది నెలలు ఉండే క్యాలెండర్ ను ప్రవేశపెట్టి మార్చి నుండి కొత్త సంవత్సరం మొదలయ్యేదన్నారు. మన పూర్వీకులు ఖగోళ శాస్త్రం అధ్యయనం చేసి కనుక్కొని, అమలు చేస్తున్న మన కాలగమానాన్ని, పంచాంగాన్ని విదేశీయులు గ్రహించినవే ఇవన్నీ, కానీ ఆంగ్లేయులు మాత్రం జనవరి నుంచి కొత్త సంవత్సరం ప్రారంభం అని తలా తోక లేని విధానాన్ని అమలుపరిచారన్ని ఆరోపించారు. కాబట్టి నేటి యువతరం జనవరి 1 అంటు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి వృధా ఖర్చులు, పీకలదాకా మద్యం తప్ప తాగి చిందులు వేస్తూ, ఆరోగ్యాని పాడుచేసుకోవడం, యువకులైతే తల్లిదండ్రులను బలవంతం చేసో, అప్పులు చేసి అర్ధరాత్రిలో బైకులు మీద, కార్ల మీద చేసే వీర విహారాలు ఎన్ని అనర్థాలకు దారి తీస్తున్నాయో ఆలోంచించాలన్నారు. దీనికితోడు ప్రభుత్వం ప్రజలను, యువకులను మరింత తాగుడుకు బానిసలు చేసేలా మద్యం వైన్ షాపులు, బెల్టుషాపులు, బార్లు, రెస్టారెంట్లు వ్యాపారం చేసి యువకుల బలహీనతలతో ఆడుకుంటూ, మరోపక్క పోలీస్ వారు విధించే చాలన్లతో లాభాలు గడిస్తున్నాయని మండిపడ్డారు. విదేశీ విష సంస్కృతిని విడనాడుదాం, స్వదేశీ సాంస్కృతిని కాపాడుదామన్ని పేర్కొన్నారు. వేలయేళ్ళ కాలగణన, వేళ్ళతో లెక్కించి, ఖగోళం, భూగోళం, కథలతో పెద్దలు వివరించేవారన్నారు. కాబట్టి సంస్కృతి, సాంప్రదాయాల తెలుగు నూతన సంవత్సరం మన ఉగాది పండుగను కుటుంబ సమేతంగా ఇంటిల్లపాది వైభవోపేతంగా షడ్రుచుల సమ్మేళనంతో జరుపుకుంటూ సర్వరోగనివారిణి అయినా పచ్చడిని సేవనం చేద్దామన్ని బీజేపీ జిల్లా నాయకులు సోమ శేఖర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు.

# ప్రహరీ గోడ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఉపసర్పంచ్ చిట్టి శంకర్ నాయక్

**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని చంద్రబండ తండా గ్రామంలో గిరిజన సమాజానికి ఎంతో ఉపయోగకరంగా నిలవనున్న గిరిజన భవన కమ్యూనిటీ హాల్ చుట్టూ నూతన ప్రహరీ గోడ నిర్మాణానికి సోమవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఈ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.5 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ 2016లో అప్పటి మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు గిరిజన భవనాన్ని మంజూరు చేశారు. కొన్ని అడ్డంకుల కారణంగా అప్పట్లో భవనం పూర్తికాలేదు. ఇప్పుడు మళ్లీ మంత్రి సహకారంతో భవనం పూర్తి కావడంతో పాటు, భద్రత కోసం ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉంది. ఈ భవనం గిరిజనుల సమావేశాలు, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్రంగా మారుతుంది. త్వరలోనే పూర్తిగా గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం అని తెలిపారు. గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌లు భూమి పూజ చేసి పనులను ప్రారంభించగా, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమంలో వార్డు సభ్యులు మూడావత్ శంకరమ్మ, హన్మంతు నాయక్, జరుపుల బుట్టి తారు నాయక్‌తో పాటు కోడావత్ సోమ్లా నాయక్, మూడావత్ బాలు నాయక్, కేతావత్ నరసింహ నాయక్, కేళావత్ లక్ష్మణ్ నాయక్, కేతావత్ భాస్కర్ నాయక్, మూడావత్ మేహన్ నాయక్, కేళావత్ సేవ్యా నాయక్, కేతావత్ శివుడు నాయక్, కేతావత్ రామశీల నాయక్, మూడావత్ రామ్యా నాయక్ తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# గీతమ్ బ్రైట్ పాఠశాలలో ఆకట్టుకున్న సైన్స్ ఎక్స్ పో

**మహబూబ్‌నగర్ సూరన్యూస్ :** సోమవారం పట్టణ కేంద్రం మర్లు లోని గీతమ్ బ్రైట్ పాఠశాలలో సైన్స్ ఎక్స్ పో నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా మండల విద్యా శాఖ అధికారి లక్ష్మణ్ సింగ్ హాజరయ్యారు.ఎం ఈ ఓ మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తరగతినుండే ప్రారంభమవు తుందని అన్నారు. ఆలోచనలకు పదునుపెట్టి అన్ని సబ్జెక్ట్‌లలో విషయ





పరిజ్ఞానం సంపాదించాలన్నారు. మహబూబ్ నగర్ జిల్లా ట్రస్మా అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ, భవిష్యత్తులో విద్యార్థులు ఎంచుకున్న రంగంలో రాణించాలంటే దృఢసంకల్పం పట్టుదలతో చదివి ఉన్నతంగా జీవించాలన్నారు. సైన్స్ ఎక్స్‌పోలో సామాన్య శాస్త్రం,జీవశాస్త్రం,భౌతిక ,రసాయన శాస్త్రం, గణితం, తెలుగు, హిందీ, ఆంగ్ల విభాగాలలో వివిధ ప్రయోగ నమూనా ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రెసిడెంట్ సాయి బన్న గౌడ్ మాట్లాడుతూ,విద్యార్థులు వినూత్న ఆలోచనలతో ఆవిష్కరణలు చేపట్టాలన్నారు.కరెస్పాండంట్ సుధారాణి మాట్లాడుతూ, ఈ నెల 18 న హైదరాబాద్ లో నిర్వహించిన నేషనల్ లీడ్ చాంపియన్ షిప్ కు మహబూబ్ నగర్ గీతం గ్లోబల్ పాఠశాల లో 8 వ తరగతి చదువుతున్న ధనుష్ రెడ్డి, అభిరామ్ లు ఎంపికయ్యారని తెలిపారు.జనవరి 30 న బెంగళూరు లో నిర్వహించే జాతీయస్థాయి లీడ్ ఛాంపియన్షిప్‌లో పాల్గొంటారని తెలిపారు.కరస్పాండెంట్ క్రిష్ణ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల కలలను తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేదిశగా డిజీటల్ ప్యానెల్ బోర్డు ఏర్పాటుచేసి తరగతులు నిర్వహిస్తామన్నారు. లీడ్ కస్టమర్ సక్సెస్ డైరెక్టర్ అనిల్ సుంకర మాట్లాడుతూ, విద్యార్థులకు లెడ్ ,ఎల్గా, అబకాస్ ఐఐ టీ, నీట్ టాపిక్స్ ను ప్యానెల్ బోర్డు ద్వారా విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్నారని తెలిపారు.9 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ మూష నరేందర్,20 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ అనంత్ రెడ్డి మాట్లాడుతూ, తరగతికి మాత్రమే పరిమితం కాకుండా వినూత్నంగా ప్రయోగాలతో, విలువలతో కూడిన విద్యను అందిపుచ్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ సమీర్, నూర్జహాన్, ఓం ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను పలువురు ఆసక్తిగా తిలకించారు. సైన్స్‌ఎక్స్‌పో నిర్వహణకుకు సహాయ సహకారాలు అందజేసిన ఉపాధ్యాయ బృందాన్ని కరస్పాండెంట్ సుధారాణి, క్రిష్ణ. సుంకర అనిల్ అభినందించారు.

## కలెక్టరేట్ ప్రజావాణికి 19 ఫిర్యాదులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 19 ఫిర్యాదులువచ్చాయి. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్య తనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను అధికారులకు సూచిం చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యా దులను పెండింగ్ లో పెట్ట కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో వివిధ శాఖల అధికా రులు ఎ.ఓ.తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు




**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండలం కేంద్రంలో సోమవారం న్యాయ సేవ అధికార సంస్థ వాలంటీర్ పి.కృష్ణవేణి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలకు చిన్నతనంలో పెళ్లిళ్లు చేస్తే చట్టరీత్యా నేరం అని తల్లిదండ్రులు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది అని తెలిపారు.ప్రతి ఆడపిల్లకి 18 సంవత్సరాలు అబ్బాయిలకు 21 సంవత్సరం నిండిన తర్వాతనే పెళ్లి చేయాలి అని, ఈ సమాజంలో ఆడ మగ ఇద్దరు సమానమే కావున వరకట్న వేధింపులు, గృహ హింస బారిన ఎవరైనా బాధపడుతున్న దానికి పరిస్కార మార్గము ఉంటుందన్నారు. ముఖ్యంగా మహిళలు లీగల్ సమస్యలు ఉన్నచో న్యాయ సేవ సంస్థ వాళ్ళని సంప్రదించవచ్చని తెలిపారు. ఆడపిల్లలపై సమాజంలో జరుగుతున్న నేరాలు-ఘోరాలపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని వివరించడం జరిగింది. ముఖ్యంగా అక్షరాస్యత చాలా అవసరం అని ప్రతి ఒక్కరు చదువుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో వాలంటీర్ పి. కృష్ణ వేణి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరంలో నిర్వహించే నిత్యాదన్నదానానికి దాతల విరాళం



**అచ్చంపేట సూర్య న్యూస్:** అచ్చంపేట మండల పరిధిలో గల శ్రీశైల ఉత్తర ద్వారం శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం ఆలయం నందు జరుగు అభివృద్ధి పనులు మరియు భక్తులకు వసతులు సౌకర్యంలు మరియు ఆలయం నుండి జరుగు పూజా కార్యక్రమం చూసి సోమవారం హైదరాబాదు నివాసి బుధల గుమ్మ రామకృష్ణ ప్రశాంతి దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో నిత్య అన్నదాన కార్యక్రమమునకు తమ వంతు 25,000 విరాళాలను ఆలయ అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ బీరం మాధవ రెడ్డి, ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం దాతలను ఆలయం నందు పూజా కార్యక్రమంలో నిర్వహించి వేద ఆశీర్వాదం ఇప్పించి శాలువాతో సత్కరించారు.

# పురాతన బావిని బాగుచెద్దామన్న యువకులు

**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రము రాజోలి గ్రామంలో ఉన్నటువంటి పురాతన పెద్దబావి నీరు త్రాగేవారు 2009లో సంభవించిన వరదల కారణంగా నీరు కలుషితమై ఎవరూ కూడా బావినీరు వాడకం వదిలేశారు అప్పటినుండి బావిని చేత్త కుండిగా భావించి చెత్త వేయడం మొదలుపెట్టారు మంచి నీటి బావి నీ ఈ పరిస్థితుల్లో చూడలేక కొంతమంది యువకులుబావిని శుభ్రం చేసి నీరు వాడుకునే విధంగా చేయాలనీ భావించి ఈ బావి నీ శుభ్రంచేసే ప్రయత్నం చేస్తున్నారు ఈ సందర్బంగా యువకులు మాట్లాడుతూ ఈ బావి నీళ్ల వాడకపోవడంతో అందులో నానాక చెత్త వెయ్యడంతో ఈ బావి మొత్తం చెత్తతో నిండిపోయింది రాజోలి మండల కేంద్రంలో సుమారుగా 10 నుంచి 15 బావులుండేటివి ఇప్పుడు ఇదొక్కటే మిగిలింది ఈ బావిని కాపాడుకోవడం మన బాధ్యతగా అని కుమ్మరివీధిలో ఉన్న యువకులంతా ఆలోచన చేసి గత రెండు రోజుల నుంచి ఎంతో శ్రమించి ఆ చెత్తను మొత్తం బయటికి వేయడం జరిగింది మా కుమ్మరి వీధిలోని యువకులు స్వచ్ఛందంగా ఇందులో పాల్గొన్నారు ఇంకా కొంతమంది యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసి ఉంది. ఆ బావిలో





ఉన్న నీటిని మోటార్ల ద్వారా బయటికి పంపడానికి ఎవరైనా దాతలు స్వచ్ఛందంగా ముందుకు వస్తారని భావిస్తున్నాము మాకు ఎవరైనా సహాయ సహకారాలు అందించాలని కోరారు

# తాడిపర్తిలో గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ

**గోపాలపేట సూర్య :** మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో గొర్రెలు మేకల కు ఉచితంగా నటల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ పేరి లోకా రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న నటల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని గొల్ల కురువలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు మొత్తం 5100 32 గొర్రెలు మేకల కు నటల మందు పంపిణీ చేసినట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ ఆంజనేయులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ డి రామచంద్రయ్య మాజీ డిఎస్ పిసి ఎస్ యు వైస్ చైర్మన్ చంద్రయ్య వార్డు మెంబర్ ప్రీతి వంశీకృష్ణ కురుమూర్తి మధుబాబు సిబ్బంది శ్రీనివాసులు శివ శంకరయ్య కృష్ణయ్య పాల్గొన్నారు అదేవిధంగా గోపాల్ పేట మండల కేంద్రంలో గొర్రెలు మేకల కు ఉచిత నట్టల నివారణ మందు కార్యక్రమాన్ని ప్రారంభించారు 54045 గొర్రెలు మేకల కు నట్టల మందులు పంపిణీ చేసినట్లు డాక్టర్



ఆంజనేయులు తెలిపారు గ్రామ ఉపసర్పంచ్ కేశవులు గొర్రెల సంఘం అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ మాజీ అధ్యక్షులు పుల్లయ్య యాదవ్ నాయకులు శివన్న బాలరాజు వెంకటయ్య బొక్కల యాదవ్ తదితరులున్నారు.

## కంది కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుకు న్యాయం చేయాలి : కేఎస్ డిమాండ్

**నారాయణపేటటౌన్ సూర్యన్యూస్:** నారాయణపేటమార్కెట్ యార్డులో కందికొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి. రైతులకు న్యాయం చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ డిమాండ్ చేసింది.సోమవారం నారాయణపేట కార్యాలయంలో జరిగిన జిల్లా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు పత్తి తరువాత కంది పంట సాగు చేస్తారని అన్నారు.అయితే ఈ సారి కంది కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయక పోవడం వల్ల కనీస మద్దతు ధర పొందలేక పోవుచున్నారని అన్నారు.ఇది వరకే అధికారులకు విన్నవించినా ఏర్పాటు చేయలేదని అన్నారు.కంది క్వింటాలుకు 6వేల నుంచి 7 వేల ధర లభించడంలేదని అన్నారు.వెంటనే అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ. జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి జిల్లా



ఉపాధ్యక్షులు శాసమల బాలప్ప జిల్లా సహా కార్యదర్శి మైపాల్‌రెడ్డి ఓబులా పురం కోశాధికారి పటేల్ రంగారెడ్డి మండల అధ్యక్షులు గణప్ప శ్రీనివాస్ జాజపూర్ లక్ష్మీకాంత్ శాసనపల్లి కూర రాములు షేర్నపల్లి ఉట్కూరు మండల అధ్యక్షుడు ప్రవీణ్%అ% గ్రామ అధ్యక్షుడు నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

## కవిరామ్ మహారాజ్‌ను సన్మానించిన డిఎస్పి వ్యవస్థాపకులు డాక్టర్ విశారదన్

**లింగాల, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొత్తచెరువుతాండ 3వ వార్డు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పూర్ణకంటి రాములు కవిరామ్ మహారాజ్ ను హైదరాబాద్ అబ్దుల్లాపూర్ మెట్ బాటసింగారు లోని మాదిగ జాగృతి సంఘ భవన్ లో ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఘనంగా సన్మానించారు.బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ తరపున ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థిగా పూర్ణకంటి రాములు కవిరామ్ మహారాజ్ వార్డు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం నాగర్‌కర్నూల్ జిల్లాలోనే మొదటిదని తెలుసుకున్న డిఎస్పి వ్యవస్థాపకులు డాక్టర్ విశారాధన్ ఆయనకు శాలువాతో సన్మానించి అభినందించారు.రానున్న కాలంలో మాదిగ జాగృతి, బీసీ,ఎస్టీ,ఎస్టీ జేఏసీ,ధర్మ సమాజ్ పార్టీని గ్రామీణ స్థాయి నుండి బలోపేతం కోసం కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు.



# అడ్డాకులలో ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ

**అడ్డాకుల, సూర్యన్యూస్:** అడ్డాకుల మండల కేంద్రంలోని మండల సమైఖ్య భవనంలో సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ను అధికారులు, స్థానిక నాయకులు, మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సమైఖ్య సభ్యులు సర్పంచ్ దశరథ్ రెడ్డి, ఉపసర్పంచ్ సాయి, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ మహిళా సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న బాధ్యతకు చీరల పంపిణీ కార్యక్రమం ఒక నిదర్శనమని, గ్రామంలో ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు చేరేలా మహిళల భాగస్వామ్యం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.



# పీర్జా పూర్‌లో భూతగదాలో అన్నను చంపిన కసాయి తమ్ముడు

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డిశంబర్ 29): మండల పరిధిలోని పిర్జా పూర్‌లో సోమవారం నాడు భూ తగాదాల వల్ల అన్నను కొట్టి చంపా డు అని స్థానిక ఎస్ ఐ. విజయ్ తెలిపారు. ఎస్ ఐ విజయ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. భూ తగాదాల వల్ల ఇద్దరు అన్న తమ్ముళ్ళ మధ్య గొడవలు జరుగగా తమ్ముడు రాములు బాగా కొట్టి, గట్టిగా పిడిగుద్దుల తో అన్న వెంకటయ్య ను కొట్ట గా అన్న వెంకటయ్య అక్కడికక్కడే మరణించాడు అని ఎస్ ఐ విజయ్ తెలిపారు. మృతుని బార్య నర్సమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు.



# మంత్రి పదవిపై శ్రద్ధతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని గాలికొదిలేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**- లక్ష ఓట్లు ఉన్న తుర్కయంజాల్ లో సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలి - తుర్కయంజాల్ మున్సిపాలిటిని నాలుగు డివిజన్లు చేయాలి**



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 29 ) :
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవిపై ఉన్న శ్రద్ధ, నియోజకవర్గం అభివృద్ధిపై లేదని తుర్కయంజాల్ బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు.సోమవారం తుర్కయంజాల్ పరిధిలోని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్ లో బీఆర్ఎస్ నేతలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయం లేకుండా జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీల విలీనం, జోన్లు, డివిజన్ల ఏర్పాటుపై ఏకాదాటి నిర్ణయంతో ఉన్న కానీ స్థానిక ఎమ్మెల్యే రంగారెడ్డి నోరుమెదకపోవడం దారుణమని అన్నారు.రాష్ట్రంలోనే అతిపెద్ద మున్సిపాలిటీగా, లక్ష ఓట్లు ఉన్న తుర్కయంజాల్‌ను కాదని, కేవలం 15వేల ఓట్లు ఉన్న ఆదిభట్లను సర్కిల్‌గా చేయడంలో రాజకీయ కుట్ర దాగి ఉందన్నారు.కేవలం 7కి.మీ దూరంలో ఉన్న ఎల్బీనగర్ జోన్ కాదని, 40 కి.మీ. దూరంలో ఉన్న శంషాబాద్‌లో తుర్కయంజాల్ మున్సిపాలిటిని కలపడం అవివేకమన్నారు.ఏదైనా సమస్యపై సాధారణ, మధ్య తరగతి ప్రజలు శంషాబాద్ వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. నామినేటెడ్ పదవులకు ఆశపడి తుర్కయంజాల్ కాంగ్రెస్ నేతలు బర్నింగ్ సమస్యపై మాట్లాడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీలో కలిపినా, ఒక్క జోనల్ ఆఫీసు కూడా తీసుకురాలేకపోవడం ఎమ్మెల్యే రంగారెడ్డి చేతగానితనమేనని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు.స్వార్థ, రాజకీయ ప్రయోజనాల కోసం ఎమ్మెల్యే రంగారెడ్డి 60వేల ఓట్లతో తొర్రూరు వార్డును ఏర్పాటు చేయించుకున్నారన్నారు. మంత్రి పదవి కోసం ఆశపడి, నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే గాలికొదిలేశారన్నారు.తుర్కయంజాల్‌లో నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే ఆదిభట్ల సర్కిల్‌ను ఎత్తివేసి,లక్ష ఓట్లు ఉన్న తుర్కయంజాల్‌లో సర్కిల్ ఆఫీసు ఏర్పాటు చేసేలా పోరాడాలని సూచించారు.లేదంటే తుర్కయంజాల్ అఖిలపక్షం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో తీవ్ర స్థాయిలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, సామ సంజీవరెడ్డి, బొక్క గౌతమ్‌రెడ్డి, చెరుకు రఘునాథ్ గౌడ్,కాకుమాను చిన్నయ్య, మోహన్ గుప్తా,గుత్తా మహేందర్ రెడ్డి, కొంద్రు మల్లేశ్,బింధు రంగారెడ్డి, మర్రి సంపతీశ్వర్ రెడ్డి ,మేతరి అశోక్, చెవుల నరేందర్, బుడ్డ బాబు, తుమ్మలపల్లి వెంకట్ రెడ్డి, రాయబండి శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో ఆరోగ్యం ఆనందం సాధ్యం : మాజీ ఎంపీపీ అనిత విజయ్




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29) క్రీడలతో ఆరోగ్యం ఆనందం సాధ్యమని మాజీ ఎంపీపీ అనిత విజయ్ చెప్పారు. ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండాలో ఈనెల 22 నుండి నిర్వహించిన ఎంపిఎల్ 5 క్రికెట్ టోర్నమెంటు లో విజేతలకు సోమవారం ఆమె బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా టోర్నీలో ప్రథమ విజేతగా నిలిచిన అంబర్ సింగ్ వారియర్స్ కు 30 వేల రూపాయలు, ద్వితీయ విజేత గా నిలిచిన చత్రపతి శివాజీ టీంకు 20,000 రూపాయలను ఆమె అందజేశారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలలో గెలుపు, ఓటమి సహజమని నేటి ఓటమి రేపటి విజయానికి నాంది అని చెప్పారు. గ్రామీణ క్రీడా టోర్నమెంటు లను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని తమలోని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి గుర్తింపు పొందాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్ నాయక్, మాజీ సర్పంచ్ అంబర్ సింగ్, వార్డు సభ్యులు మల్లేష్, హనుమంతు, భాస్కర్, మణిపాల్, సీతారాం, కృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మోకిలా తండా గ్రామపంచాయతీ వెనక భాగంలో ఉన్న స్థలాన్ని వెంటనే సర్వే నిర్వహించాలి



శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)మోకిలా తండా గ్రామపంచాయతీ వెనుక భాగంలో ఉన్న స్థలాన్ని వెంటనే సర్వే నిర్వహించాలని మోకిలా తండా గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఈనెల 24 న మోకిలా తండాలో జరిగిన భూమి వివాదంలో భాగంగా, తాండ గ్రామపంచాయతీ వెనుక భాగంలో గల స్థలాన్ని రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే నిర్వహించాలని తాండ గ్రామస్తులు డిమాండ్ చేశారు. రోడ్డుపై ట్రాఫిక్ జామ్ కావడంతో వెంటనే అక్కడికి చేరుకున్న మోకిలా పోలీసులు, తాండ వాసులను ధర్నా విరమంచాల్సిందిగా కోరగా, ఎంతకు వినకపోవడంతో మోకిలా సిఐ వీరబాబు, శంకర్పల్లి ఎమ్మార్వో సురేందర్ కు ఫోన్ చేసి గ్రామస్తులతో మాట్లాడించారు. నోటీసులు ఇచ్చి వారంలోగా సర్వే నిర్వహిస్తామని ఎమ్మార్వో చెప్పగా, తాండ గ్రామస్తులు ఆందోళన విరమించారు.

# గెలిచినా.. ఓడినా ప్రజల కోసమే పని చేస్తా

**సొంత నిధులతో నర్సప్పగూడ 2వ వార్డులో బోర్ వేయించిన మాజీ వార్డు సభ్యులు కాట్న బాల్ రాజ్**



నందిగామ, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 29): పదవులు , ధనార్జన తనకు ముఖ్యం కాదని, గెలిచినా.. ఓడినా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నందిగామ మండలం నర్సప్పగూడ మాజీ 6వ వార్డు సభ్యులు, 2వ వార్డు కాంటెస్టెడ్ అభ్యర్థి కాట్న బాల్ రాజ్ అన్నారు. గ్రామంలోని 2వ వార్డులో ప్రజల నీటి ఇబ్బందులు గుర్తించి తన సొంత నిధులతో నూతనంగా బోర్ డ్రిల్ చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు నర్సప్పగూడ గ్రామంలో సోమవారం మాజీ ఉపసర్పంచ్, నాయకులు, కాలనీప్రజలతో కలిసి బోర్ డ్రిల్లింగ్ పనులను కాట్న బాల్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలిసినవాడిగా మానవతాదృక్పధంతో 2వ వార్డులో బోర్ డ్రిల్లింగ్ కు ముందుకువచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సప్పగూడ ఉపసర్పంచ్ అప్పల సిద్ధయ్య , మాజీ ఉపసర్పంచ్ నీరటి రవీందర్, కాట్న శేఖర్ , గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రిని సన్మానించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29) రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను సోమవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సన్మానించారు. ఫుడ్ కమిషన్ కార్యాలయానికి విచ్చేసిన ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ ఆహార భద్రత చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నిరుపేదలు, అర్హులైన లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పిడిఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి పారదర్శకత పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ప్రజల సంక్షేమం కోసం కమిషన్ నిరంతరం కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# నాబార్డ్ సహకారంతో విజయడైరీలకు మైక్రో ఏటిఎమ్‌ల పంపిణీ




మాడ్గుల, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 29): నాబార్డ్ సహకారంతో విజయడైరీకి పాలు సరఫరా చేసే పాడిరైతులు, రైతుల ప్రయోజనార్థం కో ఆపరేటివ్ సొసైటీల ద్వారా మైక్రో ఏటిఎమ్ లు ఏర్పాటుచేస్తున్నట్లు మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి తెలిపారు. ఈ మేరకు బేగంపేట మేరీగోల్డ్ హోటల్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, విజయడైరీ సిజిఎమ్ మధుసూధన్ రావు, విజయడైరీ రంగారెడ్డి జిల్లా డిప్యూటి డైరెక్టర్ మోహన మురళి, ముల్కనూరు డైరీ ప్రవీణ్ కుమార్ రెడ్డి ల సమక్షంలో మాడ్గుల బిఎమ్ సికి మొదటగా మైక్రో ఏటిఎమ్ అందుకున్నట్లు విజయడైరి చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి తెలిపారు. అదేవిధంగా మాడ్గుల బిఎమ్ సి పరిధిలోని 27 పాలసేకరణ కేంద్రాలకు, 100 లీటర్లకు పైబడి విజయడైరీకి పాలు సరఫరా చేసే పాడీ రైతులందరికి ఈ మైక్రో ఏటిఎమ్ లను తొందరలోనే పంపిణీ చేయనున్నట్లు సమావేశంలో వెల్లడించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో విజయడైరీతో పాటు ఫిషరీస్, మహిళా సమాఖ్య, వివిధ కోఆపరేటివ్ సొసైటీల ప్రతినిధులు పాల్గొన్నారని విజయ డైరీ చైర్మన్ వెల్లడించారు.




# ఉద్యోగులు విధి నిర్వహణలో చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి ఎస్సై వెంకటేష్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (డిసెంబర్ 29) ఉద్యోగులు విధి నిర్వహణలో చేసిన సేవలు ప్రజలలో చిరస్థాయిగా నిలుస్తాయని ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఆమనగల్లు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి సైబరాబాద్ కమిషనర్ రేట్ లోని స్పెషల్ బ్రాంచ్ కు బదిలీపై వెళ్తున్న శోభన్ బాబును సోమవారం పోలీస్ స్టేషన్లో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండేళ్లుగా ఆమనగల్లులో నిబద్ధత తో విధులు శోభన్ బాబు నిర్వహించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో అంకిత భావంతో విధులు నిర్వహించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నీళ్ల ట్యాంకు ఎక్కిన యువకుడు

## –ఎస్ఐ , సర్పంచ్ సమస్య పరిష్కారం చేయడంతో ట్యాంకు దిగిన యువకుడు



పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 29)ః గ్రామంలో రహదారి సమస్య పరిష్కారం చేయాలంటు ఓ యువకుడు నీళ్ల ట్యాంకు ఎక్కిన సంఘటన సోమవారం వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ గ్రామానికి చెందిన పింజరి మేహిన్ అనే యువకుడు ఇంటి స్థలం విషయంలో గత కొంత కాలంగా గ్రామస్థులతో గోడవ జరుగుతుంది. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌తో పాటు మండలంలో సంబందిత అధికారులకు పిర్యాదు చేశాడు. తనకు న్యాయం జరుగడం లేదంటు మనస్థాపంకు చెందిన మేహిన్ సోమవారం సాయంత్రం ఇంటి పక్కన ఉన్న నీళ్ల ట్యాంకు ఎక్కాడు. ఈ విషయాన్ని తెలసుకున్న పెద్దేముల్ ఎస్ఐ శంకర్, గ్రామ సర్పంచ్ దాసరి నర్సిములు, గ్రామ



పంచాయతి కార్యదర్శి లాలప్పతో పాటు గ్రామ పెద్దలు రంగంలోకి దిగి ట్యాంకు పై నుండి మేహిన్ దింపేందుకు ప్రయత్నించారు. నీకు న్యాయం చేస్తామంటు సుమారు రెండు గంటలకు పైగా నీళ్ల ట్యాంకు ఎక్కిన మేహిన్‌కు పిలచిన ట్యాంకు దిగలేదు. గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు ఎవరు చెప్పిన మాట వినలేదు. రహదారి బాటను నా ముందు బాగుచేస్తే నేను ట్యాంకు దిగుతానని చెప్పడంతో గ్రామ పంచాయతి అధికారులు జేసీబీ సహయంతో రహదారి బాటను బాగుచేయడంతో అప్పుడు మేసిన్ ట్యాంకు పై నుండి కిందికి దిగాడు. ఈ సంఘటన స్థలంకు తాండూరు రూరల్ సీఐ ప్రవీన్‌కుమార్ రెడ్డి కూడ వచ్చారు.

# జర్నలిస్టుల ఐక్యతకు నూతన నాయకత్వం

## ★ టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడిగా కోలా వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా కొలెపాక వెంకట్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్,29)ః తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్, టీజేఎఫ్ (హెచ్–143) మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా కోలా వెంకటేశ్వర్లు (మేడ్చల్ జిల్లా సాక్షి రిపోర్టర్), ప్రధాన కార్యదర్శిగా కొలెపాక వెంకట్ (కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నమస్తే తెలంగాణ ఇన్చార్జి)లను సోమవారం నియమించారు. ఈ మేరకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) – టీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్ లు నూతన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కోలా వెంకటేశ్వర్లు, కొలెపాక వెంకట్ మాట్లాడుతూ,... తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మేడ్చల్?మల్కాజిగిరి జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులను విభజించేలా ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన జీవో 252కు సవరణ కోరుతూ జర్నలిస్టులందరినీ ఐక్యం చేసి పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.



అలాగే జర్నలిస్టులకు జారీ చేసిన హెల్త్ కార్డులు కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా అమలయ్యేలా ఉద్యమిస్తామని పేర్కొన్నారు.జర్నలిస్టుల్లో ఐక్యత పెంపొందించేలా బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తూ, యూనియన్ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని నూతన జిల్లా నాయకత్వం స్పష్టం చేసింది

# ఐక్యతే బలం– సంఘ సేవలే లక్ష్యం

## : మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి★ నాగారం రెడ్డి సంఘం 2026 నూతన క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరణ




కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః సంఘ ఐక్యత, సామాజిక అభివృద్ధికి ప్రతీకగా నాగారం రెడ్డి సంఘం 2026 సంవత్సరానికి రూపొందించిన నూతన క్యాలెండర్‌ను నాగారం రెడ్డి భవనంలో రెడ్డి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం రోజు ఆవిష్కరించారు. ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు అప్పమ్మగారి రాంరెడ్డి, సలహాదారులు మోకు జగన్ మోహన్ రెడ్డి, కొమురెల్లి సుధాకర్ రెడ్డి, కౌకుట్ల అనంత రెడ్డి, కౌకుట్ల కృష్ణ రెడ్డి, నోముల జంగా రెడ్డి, కొండా జంగా రెడ్డి, మాది రెడ్డి వెంకట్ రెడ్డి, గణపురం వెంకట్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమానికి శోభనిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ...“సంఘ ఐక్యతతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుంది. నాగారం రెడ్డి సంఘం ప్రారంభం నుంచే సేవ, ఐక్యత, అభివృద్ధి లక్ష్యాల తో ముందుకు సాగు తోంది. సంఘం చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు, యువతకు దిశానిర్దేశం చేయడం అభినందనీయం. 2026 నూతన క్యాలెండర్ సంఘ కార్యకలాపాలకు మార్గదర్శకంగా నిలిచి, రెడ్డి సోదరుల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేస్తుంది” అని పేర్కొన్నారు. సంఘ అధ్యక్షులు కొడిమ్యాల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంటేరు మధుసూదన్ రెడ్డి, కోశాధికారి కనకాల రామచంద్ర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నాంచారి కృష్ణ రెడ్డి, సంయుక్త కార్యదర్శి గూడూరు జైపాల్ రెడ్డి, కార్య నిర్వాహక అధ్యక్షుడు బొల్లము సురేందర్ రెడ్డి, కార్య నిర్వహణ సభ్యులు మాది రెడ్డి జంగా రెడ్డి, చినుకుల వెంకట్ రెడ్డి, పన్నాల విజయ రెడ్డి, గోసుకొండ ఆశిష్ రెడ్డి, కందాడి శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని సందీప్ రెడ్డి, నాగారం రెడ్డి సోదరులు, సీనియర్ నాయకులు బైరెడ్డి మల్లారెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్త గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో సంఘం ఆదర్శంగా నిలవాలని నేతలు ఆకాంక్షించారు.



వికారాబాద్ జిల్లా లో ఇంచార్జి అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) గా రాజేశ్వరి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్బంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ని కలిసి పూల మొక్క అందజేసి ధన్యవాదములు తెలిపారు.

## ఏఎంసి డైరెక్టర్ భరత్ రెడ్డిని సన్మానించిన డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః కుల్కచర్ల మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డిని డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్ ఓ కార్యక్రమంలో శాలువాతో సన్మానించి అభినందించారు. పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రతి ఒక్క యువకులకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. చిన్న వయసులోనే మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన భరత్ రెడ్డిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలన్నారు.

# పోచారం డివిజన్ కార్యాలయం సందర్శించిన డిసి వాణి

## ★ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన రెవెన్యూ అధికారులు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః డివిజన్ అధికరులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి అన్నారు. పోచారం డివిజన్ కార్యాలయం సందర్శించిన సందర్భంగా రెవిన్యూ అధికారులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోచారం డివిజన్‌కు చెందిన రెవెన్యూ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జినుగుర్తిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

▶▶ లక్ష రూపాయలతో గ్రామంలో నీటి సమస్య ఎక్కడ ఉంటే అక్కడ పైపులైను ఏర్పాటు నల్ల కలెక్షన్ ▶▶ సంక్రాంతి పురస్కరించుకొని గ్రామంలో వీధిలైట్లు పారిశుద్ధ్య పనులు చేపడతాం ▶▶ గ్రామ సర్పంచ్ మడపతి శరన్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః తాండూరు మండలం జినుగుర్తి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ మడ పతి చరణ్ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించి దశలవారీగా పూర్తి చేస్తానని పేర్కొన్నారు. సోమవారం గ్రామంలోని ఒకటో వార్డులో నీటి సమస్య తీవ్రంగా ఉండడంతో గ్రామవాడు సభ్యులు ప్రజలు తెలపడంతో కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేసి నీటి సమస్య తీర్చినట్లు పేర్కొన్నారు అంతేకాకుండా గ్రామంలో ఉన్న మౌలిక సదుపాయాలైన సంక్రాంతి పురస్కరించుకొని వీధి దీపాలు మురుగు కాల్వల పరిశుభ్రత పనులను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఏ వాడలో ఏ సమస్య ఉన్నా నేరుగా వచ్చి నాకు తెలియపరచాలని ప్రజలను కోరారు గ్రామంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా నుండి సాయక సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, పెద్దలు వాడు సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ హోంమంత్రి దేవేందర్ గౌడ్‌కు ఘట్‌కేసర్‌లో ఘన స్వాగతం పలికిన వేముల సంజీవ గౌడ్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29)ః ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోంమంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్ కు ఘట్‌కేసర్ లో ఘన స్వాగతం లభించింది. సోమవారం తన కుటుంబ సభ్యులతో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దైవదర్శనానికి వెళ్తున్న దేవేందర్ గౌడ్ కు ఉమ్మడి ఘట్‌కేసర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేముల సంజీవ గౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణుల తో పాటు వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్– వరంగల్ జాతీయ రహదారి వందన హోటల్ వద్ద స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులతో కాసేపు ముచ్చటించి బయలుదేరారు. స్వాగతం పలికిన వారిలో మాజీ ఎంపీపీలు ఏనుగు సుదర్శన్ రెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్, ఎఫ్ఎస్ సిఎస్ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మేకల నర్సింగ్ రావు, మాజీ కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్, స్థానిక బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, నాయకులు రూప్ సింగ్ నాయక్, పద్మా రెడ్డి, కాలేరు రామోజీ, లక్ష్మారెడ్డి, సిరాజ్, టి. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేఎల్ఐ కాలువ నీటితో పంటచేలకు నష్టం




**తెలకపల్లిసూర్యన్యూస్:** తెలకపల్లి మండలపరిధిలోని రాకొండ గ్రామంలో కేఎల్ఐ కాలువ సోమవారం తెల్లవారుజామున ఎగిసి పారడంతో రైతుల పంట చేలకు నష్టం వాటిల్లింది, కనీసం 20 ఎకరాల మేర వరి వేరుశనగ మొక్కజొన్న పంటచేలకు నీళ్లు చేరుకొని నష్టం వాటిలినట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు కేఎల్ఐ కాలువలో ఒకవైపు గడ్డి పెరిగి పోవడంతో నీరు ముందుకు పారడానికి ఇబ్బంది కరంగా మారింది నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో ఎగిసి పంట పొలాలకు చేరింది సమస్యను కేఎల్ఐ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు స్పందించిన అధికారులు నీటి ప్రవాహం తగ్గించారు, కేఎల్ఐ కాల్వలో పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు, రైతులు కొట్టే కృష్ణయ్య కొట్టే కాశన్న కొట్టే పర్వతాలు కొట్టే బక్కయ్య కుమ్మరి రామచంద్రయ్య కుమ్మరి పాండు తదితరుల చేలకు కేఎల్ఐ కాలువ నీరు ఎగిసి పారింది, నీటిలో చేలు మునిగిపోయాయి రహదారి వెంట నీళ్లు మల్లు కోవడంతో రాక పోకలకు ఇబ్బంది కరంగా మారింది, కాల్వ వెంట పెరిగిపోయిన గడ్డి చెత్త తొలగించి నీటి ప్రవాహం సాఫీగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ఆధ్వర్యంలో 2026 - 27 విద్యా సంవత్సరానికి ఆయా గురుకులాల్లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుంచి ప్రవేశ పరీక్ష రాసేందుకు దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ నాగ మణిమాల ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశపరీక్షకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో అయిదవ తరగతితో పాటు ఆరు నుంచి తొమ్మిదవ తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లకు ఉమ్మడి ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. అర్హులైన విద్యా ర్థిని, విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాసేందుకు 2026 జనవరి 21 లోగా ఆన్లైన్లో సంబంధిత వెబ్సైట్లో విద్యార్థుల ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, బోనఫైడ్, ఫోటో, విద్యార్థి సంతకంతో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

# గ్రామీణ పరిపాలన వ్యవస్థను అధ్యయనం చేయాలి

## - డైరెక్టర్ విలేజస్ ఇన్ పార్టనర్షిప్ డాక్టర్ నాగేంద్ర స్వామి




**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** సోమవారం పాలమూరు విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ మొదటి సంవత్సరము విద్యార్థిని విద్యార్థులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.గాలెన్న ఆధ్వర్యంలో విలేజష్ ఇన్ పార్టనర్షిప్ సంస్థను సందర్శించారు. విలేజష్ ఇన్ పార్టనర్షిప్ సంస్థ డైరెక్టర్ నాగేంద్ర స్వామి మాట్లాడుతూ,సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ విద్యార్థులు ప్రజాస్వామ్యంపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి ఎన్నికల వ్యవస్థను అర్థం చేసుకోవడంలో ముందుండాలని అన్నారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యుల పాత్ర కీలకంగా ఉంటుందని సూచించారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలుగా భావించే గ్రామపంచాయతీలలో పాలకమండలి పారదర్శక పరిపాలన అందించినప్పుడే గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందని అన్నారు.సోషల్ వర్క్ స్టూడెంట్స్ గ్రామీణ పరిపాలన వ్యవస్థ పూర్తిగా అధ్యయనం చేయాలనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డా శ్రీధర్ విలేజ్స్ ఇన్ పార్టనర్షిప్ సంస్థ కొ ఆర్డినేటర్, ఎం ఎస్ డబ్లు మొదటి సంవత్సరం విద్యార్థులు ఆంజనేయులు పరుశరాముడు, శివ, రాకేష్, వసంత, రేవతి, కీర్తి, ప్రభావతి, మానస, అఫ్రిన్ బేగం, హర్సిత, స్వాతి శివ, సుధాకర్, నార దత్తు, నవీన్,పాల్గొన్నారు.

# పేట రూరల్ ఎస్సైపై చర్యలు తీసుకోవాలి : డిజిపికి ఫిర్యాదు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన నారాయణపేట రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ రాముడు పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డికి విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముక్ బాలస్వామి సోమవారం మధ్యాహ్నం హైదరాబాదులోని రాష్ట్ర డిజిపి కార్యాలయంలో డిజిపిని కలిస లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి అత్యుత్సాహం ప్రదర్శించిన నారాయణపేట రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ రాముడు పై చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు తగిన ఆధారాలు సమర్పించారు. ఎవరు ఏ స్థాయి వ్యక్తి అనే విచక్షణ మరిచిపోయి వ్యవహరించిన రాముడు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఒక పార్టీకి అనుకూ లంగా వ్యవహరిస్తూ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారని వివరించారు. ఇదే విషయమై ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేశానని చెప్పారు. అయిన వ్యవహార శైలిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా పరిశీలిస్తున్నాయని పగుడాకుల బాలస్వామి తెలియజేశారు. ఫిర్యాదు విషయంలో డిజిపి గారు స్పందిస్తూ వెంటనే విచారణ జరిపిస్తామని చెప్పినట్లు బాలస్వామి తెలియజేశారు.

# సకాల చికిత్సతో బ్రెయిన్ స్ట్రోక్ రోగి ప్రాణాలు కాపాడిన నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రి వైద్యులు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్యన్యూస్:** జిల్లా జనరల్ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ బ్రెయిన్ స్ట్రోక్ రోగిని వైద్యులు సకాలంలో గుర్తించి తక్షణ చికిత్స అందించడం ద్వారా ప్రాణాలు కాపాడిన ఘటన ప్రశంసలందుకుంటోంది. తెలకపల్లి మండలం గౌరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పర్వతమ్మ (45) ఆదివారం రాత్రి అకస్మాత్తుగా తీవ్ర అస్వస్థతకు గురై బ్రెయిన్ స్ట్రోక్‌కు లోనయ్యారు. ఆమెకు ఎడమవైపు ముఖం వంకరగా మారడం, ఎడమ చేయి పనిచేయకపోవడం, ఎడమ కాలు పడిపోవడం వంటి లక్షణాలు కనిపించడంతో కుటుంబ సభ్యులు వెంటనే నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి ఎమర్జెన్సీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే. శంకర్ తక్షణమే స్పందించి చికిత్స ప్రారంభించారు. సిటీ స్కాన్ నిర్వహించగా మెదడుకు రక్త సరఫరాలో అంతరాయం ఏర్పడినట్టు నిర్ధారణ అయ్యింది. వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి, అవసరమైన కీలక ఇంజక్షన్‌ను సకాలంలో అందించి రోగిని అబ్జర్వేషన్‌లో ఉంచారు. వైద్య చికిత్స ఫలితంగా ఎడమవైపు పనిచేయని ముఖం, చేయి, కాలు క్రమంగా సాధారణ స్థితికి చేరుకోవడంతో పర్వతమ్మ ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండి ఐసీయూ విభాగంలో చికిత్స పొందుతున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ విజయవంతమైన చికిత్సపై ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వి. శేఖర్, హెచ్‌వోడి డాక్టర్ శశికళ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శంకర్‌తో పాటు చికిత్స అందించిన ఎమర్జెన్సీ వైద్య బృందం, నర్సింగ్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వి.శేఖర్ మాట్లాడుతూ స్ట్రోక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఆసుపత్రికి తీసుకురావడం అత్యంత కీలకం అని తెలిపారు. కొద్దిసేపు ఆలస్యం జరిగినా పరిస్థితి మరింత విషమించేదని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర వైద్య సేవలు, ఆధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఆపద సమయంలో ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ ఘటనతో నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆసుపత్రి వైద్యుల సేవలపై ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# ఆర్థిక సాయం అందించిన మైనొద్దీన్



**అడ్డాకుల, సూర్య న్యూస్:** అడ్డాకుల మండలకేం ద్రానికి చెందిన బోయరాజు ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందడంతో సోమ వారం కాంగ్రెస్ నాయకుడు, డైమండ్ పౌల్ట్రీ అధినేత ఖాజా మైనొద్దీన్ గుజ్జల బోయరాజు మృతి పట్ల విచారం వ్యక్తం చేసి తన ప్రతినిధుల ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే



**అడ్డాకుల, సూర్య న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన గుజ్జుల రాజు ఆదివారం రాత్రి అనారో గ్యంతో మరణించడంతో సోమ వారం విషయం తెలుసుకున్న దేవరకద్ర శాసనసభ్యుడు జి మధుసూదన్ రెడ్డి గుజ్జుల రాజు మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేసి స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం పంపించారు. స్థానిక నాయకులు మృతదేహానికి నివాళి అర్పించి ఆర్థిక సాయం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ బి.దశరథరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి విజయ మోహన్ రెడ్డి, జగదీశ్ చారి,ప్రేమ్ కుమార్, కిట్టు, రాజు తదితరులు ఉన్నారు.

## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757